విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, మంగ్లవారం 15, నవంబర్ 2022

పట్టణంలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - నంద్యాల : పట్టణంలో ప్రధాన కూడళ్లలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని సిపిఐ పట్టణ సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ ఆఫీసులో జరిగే స్పందన కార్యక్రమంలో కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సమూన్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని సిపిఐ పట్టణ కార్యదర్శి కె ప్రసాద్, సహాయ కార్యదర్శి జి సోమన్న తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల పట్టణంలో ప్రధాన కూడళ్లలో గతంలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఉండేవని, కొంతకాలం తర్వాత అవి పని చేయడం లేదని, ఇప్పుడు నంద్యాల జిల్లా అయినది కావున ట్రాఫిక్ రెండింతలు పెరిగినదని, నంద్యాల చుట్టుపక్కల మండలాల, గ్రామాల ప్రజలు నంద్యాలకు తమ పనుల నిమిత్తం రావడం జరుగుతుందన్నారు. ప్రధాన కూడళ్ల దగ్గర ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు లేకపోవడం వలన వాహనాలలో ప్రయాణం చేసే వృద్ధులతో, పిల్లలతో వాహనదారులు గంటలకొద్దీ నిలబడడం వలన వారి పనులకు సకాలంలో చేరుకోలేకపోతున్నారని పేర్కొన్నారు. కనుక పట్టణంలోని ప్రధాన క్రీడలలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరగా స్పందించిన కలెక్టర్ నంద్యాల జిల్లాలో ట్రాఫిక్ సిగ్నల్ లైట్లు అవసరమే మేము కూడా అధికారులతో మాట్లాడడం జరిగిందని, వీలైనంత త్వరగా ఏర్పాటయ్యే విధంగా చూస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

టిడిపి ముఖ్య నాయకుల సమావేశం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: కర్నూలు జిల్లాలో జరిగే తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన ను జయప్రదం చేయాలని శ్రీశైలం మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పేర్కొన్నారు. సోమవారం పట్టణం లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పట్టణ,మండల ముఖ్యనాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 16 నుంచి మూడు రోజుల పాటు కర్నూలు జిల్లాలో జరిగే తెదేపా జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటన ను జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

అర్హులైన వారికి ఇండ్ల స్థలాలు ఇవ్వాలి

విశాలాంధ్ర- ఆత్మకూరు టౌన్: అర్హులైన వారికి ఇంటి స్థలాలు ఇవ్వాలని 21 వార్డు కౌన్సిలర్ బోయ లక్ష్మమ్మ అధ్వర్యంలో అర్బన్ కాలనీ కి చెందిన నిరుపేదలు సోమవారం పట్టణంలోని మున్సిపల్ చైర్మన్ మారూఫ్ ఆసియా, కమిషనర్ పి. శ్రీనివాసరావులకు వినతి పత్రం సమర్పించారు. అర్బన్ కాలనీ, వెంగలరెడ్డి కాలనిలో చాలా మంది కి ఇంటి స్థలాలు రావాల్సి ఉందని తెలిపారు. ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాల ప్రకారం అర్హులైన వారికి 90 రోజుల్లో ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత నెల 29 వ తేదీన కొందరి ధరకాస్తు లు ఇచ్చామని కౌన్సిలర్ బోయ లక్ష్మమ్మ తెలిపారు . తిరిగి మిగతా వారి ధరకాస్తు లు ఇచ్చామని అన్నారు. ఛైర్మన్, కమిషనర్ సత్వరమే చర్యలు తీసుకొని విచారణ జరిపి అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇవ్వాలని అమె కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రంగ స్వామి, నాయకులు బి. శంకర్, పోస్టల్ రాముడు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

సెక్యూరిటీ పై దాడి చేసిన స్థానిక యువకుడు

విశాలాంధ్ర-శ్రీశైలం: ప్రముఖ సేవ క్షేత్రమైన శ్రీశైల క్షేత్రంలో కార్తీకమాస మూడో సోమవారం భక్తుల రద్దీ ఎక్కువగా ఉంది ఈ క్రమంలో ఆర్జిత సేవాకర్తలు వెళ్లే క్యూ లైన్ వద్ద అక్కడ విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డు దర్శనానికి వెళ్లేందుకు వచ్చిన స్థానిక యువకుడి మధ్య ఘర్షణ మాట మాట పెరిగి ఇరువురు ఒకరిపై ఒకరు పిడుగులతో దాడి చేసుకున్నారు ఆర్జిత సేవాకర్తలను పంపించే లైన్ లో తమను పంపించాలని స్థానిక యువకుడు అడగటంతో మొదలైన గొడవ ఒకరిపై ఒకరు దాడి చేసుకునే దానికి దారితీసింది క్యూ లైన్ లో వద్దనే వీరు ఇరువురు గొడవ పడటంతో భక్తులు కొద్దిపాటి భయాందోళనకు గురయ్యారు స్థానికంగా ఉన్న అధికారులు సిబ్బంది వారి ఇరువురిని విడిపించి గొడవ సద్దుమణిగేలాగా చూశారు సెక్యూరిటీ పై స్థానిక యువకుడు దౌర్జన్యాన్ని సెక్యూరిటీ సిబ్బంది అంతా కూడా సెక్యూరిటీ సిబ్బందిపై దౌర్జన్యానికి పాల్పడితే తాము ఎలా డ్యూటీ చేయాలని వాపోతున్నారు తాము ఏమైనా దురుసుగా ప్రవర్తించిన తప్పు చేసిన పై అధికారులకు సమాచారం ఇచ్చి శాఖపారమైన చర్యలు తీసుకోవాలని తప్ప ఇలా సెక్యూరిటీ గార్డు పై దాడి చేయడమేంటని వాపోతున్నారు గొడవపడిన ఇద్దరు వ్యక్తులను స్థానిక వన్ టౌన్ పోలీసులు విచారిస్తున్నట్లు సమా సమాచారం పూర్తి వివరాలు తెలియవలసి ఉంది ఏది ఏమైనా దేవస్థానంలో భక్తులను భయాందోళనకు గురి చేసే విధంగా మెలగటం ఎంతవరకు కరెక్ట్ అని భక్తులు వాపోతున్నారు భక్తులకు ఆలయ ప్రతిష్టలకు ఆలయ సాంప్రదాయాలకు భంగం వాటిల్లకుండా ఉండేలాగా చర్యలు తీసుకోవాలని భక్తులు కోరుకుంటున్నారు.

నకిలీ విత్తనాల వల్ల నష్టపోయిన పత్తి రైతులను ఆదుకోవాలి

విశాలాంధ్ర-నందికొట్కూరు : నకిలీ విత్తనాల వల్ల ంనష్టపోయిన పత్తి రైతులను తక్షణమే ఆదుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బాబా ఫక్రుద్దీన్,రఘురాం మూర్తి లు అన్నారు. సోమవారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక తహసిల్దార్ కార్యాలయం, వ్యవసాయ కార్యాలయం నందు రమేష్ బాబు అధ్యక్షతన ధర్నా కార్యక్రమం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఉమ్మడి జిల్లాలో ఖరీఫ్ సీజన్లో అధిక శాతం రైతులు పత్తి పంటను సాగు చేశారని పంట సాగు చేసి 120 రోజులు అయినప్పటికీ పంట పండలేని పరిస్థితి నెలకొందన్నారు. పూత, పిందే, కాయ లేకుండా మొక్క ఏపుగా పెరిగి రైతులకు కన్నీరు మిగిల్చిందన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి ఎండనక వాననక అప్పులు చేసి అధిక దిగుబడులు పెట్టి తీరా పంట దిగుబడి రాక నకిలీ విత్తనాలతో నష్టపోవడం జరిగిందన్నారు. నియోజకవర్గ పరిధిలోని ఆరు మండలాల్లో దాదాపు 2000 మంది రైతులు 12వేల ఎకరాలలో పత్తి పంటను సాగు చేశారన్నారు. నాణ్యమైన పత్తి విత్తనాలు అందేలా చూడాల్సిన వ్యవసాయ అధికారులు విత్తన దుకాణాలను తనిఖీ చేయకుండా ముడుపులకు ఆశపడి రైతుల నష్టానికి, కన్నీరుకు బాధ్యులు అవుతున్నారన్నారు. కాబట్టి నష్టపోయిన రైతులకు ఎకరాకు లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించి నకిలీ విత్తనాలు విక్రయించిన షాపులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి షాపులను సీజ్ చేసి పత్తి రైతులకు న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో రైతులతో అధిక సంఖ్యలో వ్యవసాయ జె డి ఏ కార్యాలయాన్ని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, ఏపీ రైతు సంఘం నాయకులు మహమ్మద్ రఫీ, మౌలాలి, విజయ్, అంకన్న రైతులు పాల్గొన్నారు.

విద్యార్థికి ఆర్థిక సాయం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : స్థానిక ఐడిఎస్ పాఠశాలలో ఆరవ తరగతి చదువుతున్న నిర్జయి సంజీవరెడ్డి జాతీయస్థాయి జంప్ రోప్ పోటీలలో గెలుపొంది బ్యాంకాక్ లో జరిగే అంతర్జాతీయ పోటీలలో పాల్గొననున్నాడు. సోమవారం రోటరీ క్లబ్ అధ్యక్షు లు దేవి శెట్టి హరీష్ బాబు విద్యార్థి నిర్జయి సంజీవరెడ్డికి 5000 రూపాయల ఆర్థిక సహాయం అందించడం జరిగింది. అంతర్జాతీయ పోటీలలో గెలుపొంది మన దేశ ప్రతిష్టను ఇనుమడింప జేయాలని ఆకాంక్షిస్తూ ఆశీర్వదించారు.

సంక్షేమమే సీఎం ధ్యేయం

విశాలాంధ్ర-శిరివెళ్ల : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు వివరించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే గంగుల భిజెంద్ర రెడ్డి సోమవారం గంగవరం గ్రామంలో నిర్వహించారు.గంగవరం గ్రామానికి వెళ్ళిన ఎమ్మెల్యే,గంగులకు, ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, ఇతర వైసీపీ నాయకులు,అధికారులకు గంగవరం గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. ఎంపీడీవో సుబ్రహ్మణ్యం ఎమ్మార్వో షేక్ మొహిద్దిన్ ఈఓపిఆర్డి సాల్మన్ రాజ్, వైసీపీ నేతలు ఇందూరి ప్రతాప్ రెడ్డి,మాజి జెడ్పీటీసీ నాయక్ నజీర్,గంగవరం వైసీపీ నేత చెన్నారెడ్డి గారి విజయ భాస్కర్ రెడ్డి,సర్పంచ్ లు, ఎంపిటీసి లు, ఇతర నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

చర్మ వ్యాధితో ఎద్దు మృతి

విశాలాంధ్ర-రుద్రవరం : చర్మవ్యాధి సోకి ఎద్దు మృతి చెందిన సందర్భం అప్పనపల్లె గ్రామంలో సోమవారం చోటుచేసుకుంది. సోమవారం గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు అప్పనపల్లి గ్రామానికి చెందిన అల్లా బకాస్ అనే రైతు వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నాడన్నారు. తనకు చెందిన ఒక ఎద్దు చర్మంపై దద్దులు, దద్దులు గా ఏర్పడి సోమవారం మృతి చెందింది అన్నారు. అప్పనపల్లి గ్రామంలో మరో ఆరు ఎద్దుల చర్మంపై ఇలాగే మచ్చలు, దద్దులు ఏర్పడ్డాయన్నారు. దీంతో గ్రామంలోని పలువురు రైతులు ఆందోళన చెందుతున్నారు. మృతి చెందిన ఎద్దును గ్రామానికి సమీపంలోనే రైతులు తీసుకెళ్లి పడేశారు.

జిల్లా సరిహద్దుల్లో విద్యార్థుల కష్టాలు

విశాలాంధ్ర-కొలిమిగుండ్ల : విద్యార్థులు చదువుకోవాలంటే బస్సు సౌకర్యం లేక కష్టాలు వెంటాడుతున్నాయి. స్కూల్ కు వెళ్లాలంటే కాలినడక లేదంటే నాపరాళ్ల ట్రాక్టర్లలో వెళ్లాల్సిన దుస్థితి నెలకొంది.ట్రాక్టర్, ఇతర ప్రైవేట్ వాహనాలలో విద్యార్థు లువెళ్తూ ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఎండ, వాన,చలి,గాలిని లెక్కచేయకుండా విద్య కోసం పడరాని పాట్లు విద్యార్థు లు పడుతున్నారు.ఎన్నో కష్టాలు పడుతున్న విద్యార్థుల కోసం విద్యార్థి బస్సు ఏర్పాటు చేయాలన్న ఆలోచన అటు అధికారులకు ఇటు పాలకులకు రాకపోవడం గమనార్హం. ఈ ఏడాది మార్చిలో తుమ్మలపెంటకు చెందిన ఓ విద్యార్థిని ప్రైవేట్ వాహనంలో వస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది.వర్షాకాలంలో తడుస్తూ, ఎండాకాలంలో ఎండుతూ విద్యార్థులు అష్ట కష్టాలు పడుతున్న అధికారులు, పాలకులు కానీ కనపడడం లేదు. పాఠశాల సమయ వేళలకు విద్యార్థులకు కోసం విద్యార్థి బస్సు ఏర్పాటు చేయకపోవడంతో తల్లిదండ్రులు ధ్వజమెత్తుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బస్సు ఏర్పాటు చేసి విద్యార్థుల కష్టాలకు తీరదించాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

గడపగడప మన ప్రభుత్వం

విశాలాంధ్ర-బనగానపల్లె: పలుకురు గ్రామ మూడవ సచివాలయం పరిధిలో గల రామకృష్ణాపురంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని బనగానపల్లె నియోజకవర్గం శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డి ప్రారంభించారు. ముందుగా గ్రామంలోని నూతనంగా నిర్మించినటువంటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన సిసి రోడ్డు 9 లక్షల రూపాయలతో 11 కె.వి విద్యుత్తు లైను ఆధునీకరణ చేసిన పనులను ఎమ్మెల్యే కాటసాని రామి రెడ్డి ప్రారంభించారు. పార్టీలకు అతీతంగా అందిస్తున్న ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఏవిధంగా అందుతున్నాయి అని ప్రజల్ని అడిగి తెలుసుకు న్నారు. జిల్లా వైయస్సార్ పార్టీ ప్రచార కార్యదర్శి సిద్ధం రెడ్డి రాం మోహన్ రెడ్డి, రామకృష్ణాపురం గ్రామ సర్పంచ్ కే.లక్ష్మి దేవి, ఎంపీడీవో శివరామయ్య రాష్ట్ర కార్యదర్శి గుండం శశి రెడ్డి,గ్రామ సచివాలయం సిబ్బంది,వాలంటీర్లు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ నమోదు

విశాలాంధ్ర - చాగలమర్రి : రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి,మాజీ మంత్రి, భూమా అఖిలప్రియ ఆదేశాల మేరకు చాగలమర్రి పట్టణంలో తెలుగుదేశం పార్టీ నంద్యాల పార్లమెంట్ స్పోక్ పర్సన్ సల్లా నాగరాజు ఆధ్వర్యంలో సభ్యత్వ నమోదు కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఆయన మాట్లాడుతూ సభ్యత్వం నమోదు చేసుకోవటానికి కార్యకర్తలతో పాటు అన్ని వర్గాల వారు ఉత్సాహం చూపుతున్నారన్నారు. ఈ సభ్యత్వం రుసుము రూ 100 చెల్లించి సభ్యత్వం చేయించుకున్న వారికి రెండు సంవత్సరాలు బీమాతో పాటు, సభ్యత్వం పొందిన సభ్యుల కుటుంబ సభ్యులు నిరుపేదలై విద్యలో మెరిట్ తో ఉన్నవారు దరఖాస్తు చేసుకుంటే ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా ఉచిత విద్య అవకాశం ఉంటుందన్నారు.అర్హులకు వైద్య సదుపాయాలు కూడా ఉంటాయని తెలియజేశారు. టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుత్తి నరసింహులు,హనీఫ్, అబ్దుల్లా,చిన్న నరసింహారెడ్డి,భాస్కర్‌రెడ్డి,టైలర్‌ఖాదర్,చోటు,టైలర్ బాషా,ఖాద్రి, కామిశెట్టి రమేష్,లక్ష్మీనారాయణ గౌడ్,శంకర్ సుబ్బారావు, జోసఫ్,బషీర్, ఓబులేసు,రమణ,ఉల్లి నాగార్జున, విజయ్,గంగన్న,కింగ్ హుస్సేన్,పాల్గొన్నారు.

సాంప్రదాయబద్ధంగా లక్ష దీపోత్సవం

విశాలాంధ్ర-శ్రీశైలం: ప్రముఖ శైవ క్షేత్రంగా శక్తిపీఠంగా విరజిల్లుతున్న శ్రీశైల మహా క్షేత్రంలో కార్తీకమాస మూడవ సోమవారాన్ని పురస్కరించుకొని ఆలయ దక్షిణ భాగంలో గల పుష్కరిణి వద్ద సాయంకాలం లక్ష దీపోత్సవం మరియు పుష్కరిణి హారతి కార్యక్రమాలను ఎంతో వైభవంగా దేవస్థానం వారు నిర్వహించారు.లక్ష దీపోత్సవ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు స్థానికులు పాల్గొన్నారు.దశ హారతులను చూసి భక్తులు ఆధ్యాత్మిక తన్మయత్వానికి లోనయ్యారు.కార్తీక మాసంలో కార్తీకదీపం వెలిగించిన కార్తీకదీపం చూసిన సకల పాపాలు నశించి అష్టైశ్వర్యాలు కలుగుతాయని పురాణాలు చెబుతున్నాయి. కార్తీక మాసంలో నది వద్ద కానీ చెరువుల వద్ద కానీ పుష్కరిణి వద్ద దీపాలు వెలిగించిన కార్తీకదీపం ని చూసిన సకల పాపాలు హరించు తాయని కార్తీక మాసంలో ఒక్క దీపాన్ని వెలిగించిన ఎంతో పుణ్యం వస్తుందని పురాణాలు చెబుతున్నాయి. శివ కేశవులకు ప్రీతికరమైనది కార్తీక మాసం అందుకే ఈ మాసంలో చేసే పూజలు ఎంతో శుభ ఫలితాలను ఇస్తాయని భక్తుల నమ్మకం.దీంతో పెద్దఎత్తున భక్తులు శ్రీశైల భ్రమరాంభమల్లికార్జున స్వాముల వారిని దర్శించుకునేందుకు తరలి వచ్చారు. దీంతో శ్రీశైలక్షేత్రం భక్తులతో కిటకిటలాడుతుంది. పెద్దఎత్తున భక్తులు తరలిరావడంతో నల్లమలలో ట్రాఫిక్ అంతరాయం ఏర్పడి భక్తులుతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

ప్రతి పేదవాడికి పక్కా గృహం

విశాలాంధ్ర-ఆత్మకూరు టౌన్: పేదల సొంతింటి కలను నెరవేర్చిన ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం అని వైఎస్ఆర్సిపి శ్రీశైలం నియోజవర్గ సమన్వయ కర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణం లోని వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను 98 శాతం నెరవేర్చారని అందులో భాగంగానే ప్రతి పేదవాడికి పక్కా గృహం ఉండాలన్న సంకల్పంతో లక్షలాది ఇళ్లను నిర్మిస్తున్న తరుణంలో ఇండ్ల నిర్మాణాల్లో అవినీతి పేరుతో రాష్ట్ర ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని ఆయన విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఆత్మకూరు మున్సిపాలిటీ పరిధిలో స్థానిక ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి ప్రతి పేదవాడికి ఒకటిన్నర సెంటు స్థలంలో ఇల్లు నిర్మించే కార్యక్రమాన్ని చేపట్టారని. ప్రతి లబ్ధదారుడికి ఇసుక సిమెంటు తక్కువ ధరకు అందిస్తున్నారన్నారు. ఎంపీపీ, జడ్పిటిసి శంకర్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజగోపాల్, కౌన్సిలర్లు విజయ్ చౌదరి, సుల్తాన్, రంగస్వామి, శంకరయ్య, యూనిస్, ప్రకాష్, వైసీపీ పట్టణ అధ్యక్షులు అంజాద్ అలీ, వైసీపీ నాయకులు రాజా మోహన్ రెడ్డి, ఎల్లారెడ్డి, ఎలిసా పాల్గొన్నారు.

సీఎం టోర్నీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-నందికొట్కూరు : నందికొట్కూరు పట్టణంలో ఈనెల 17, 18 తేదీలలో జరిగే ఏపీ సీఎం ప్రైజ్ మనీ టోర్నీని విజయవంతం చేయాలని మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్ రెడ్డి, ఎంపీపీ మురళి కృష్ణారెడ్డి అన్నారు. సోమవారం స్థానిక తాసిల్దార్ కార్యాలయం నందు ఎంపీడీవో శోభ రాణి ఆధ్వర్యంలో నిర్వహించిన జగనన్న క్రీడా సంబరాల సన్నాహక సమావేశంలో ఏపీ సీఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్ బ్రోచర్, పోస్టర్ ను క్రీడా అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలిసి వారు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ షాప్ చైర్మన్ బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఎన్నడు లేని విధంగా వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 50 లక్షల ప్రైజ్ మనీ తో పురుషులకు, మహిళలకు టోర్నమెంట్ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ జగనన్న క్రీడా సంబరాలను ప్రజా ప్రతినిధులు, అధికారులు, వాయమ ఉపాధ్యాయులు, క్రీడాకారులు అందరు కలిసి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం ఎంపీడీవో అధ్యక్షతన క్రీడ నిర్వహణ కమిటీని ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సీఎం ప్రైజ్ మనీ టోర్నమెంట్ నియోజకవర్గ కన్వీనర్ శ్రీనాథ్ పేరు మల్ల, కమిషనర్ కిషోర్, ఆర్టిసి బాబు, తాసిల్దార్ రాజశేఖర్ బాబు, మండల విద్యాశాఖ అధికారి నీ పై జూనిసా బేగం, సూది రెడ్డి రమేష్ రెడ్డి, శ్రీకాంత్, కౌన్సిలర్ లాలు ప్రసాద్, రమేష్, సి ఎస్ హై స్కూల్ కమిటీ చైర్మన్ చరణ్ తేజ్, వైసిపి నాయకులు జబ్బర్, పాల్గొన్నారు.

ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని స్టేట్ మైనార్టీ సెల్ కార్యదర్శి శంశుల్ హక్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేయడం జరిగింది. దేశ మొట్టమొదటి ప్రధానమంత్రి అయిన జవహర్లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామన్నారు. భారతదేశ అభివృద్ధిలో ఆయన పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. జీవితాంతం దేశ సేవలోనే ఉన్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆళ్లగడ్డ మండల అధ్యక్షులు బరగొడ్ల హుస్సేన్ బాషా, వసువులేటి లక్ష్మీ నరసింహుడు,శ్రీనివాసులు యాదవ్, ఆర్ఎంపివల్లి,నూరుభాష,దస్తగిరి,రాజు పాల్గొన్నారు.

బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర - నంద్యాల : ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం, బాలల దినోత్సవం సందర్భంగా ఈ నెల 11న గవర్నమెంట్ గర్ల్స్ హై స్కూల్ నందు శాంతి-అభివృద్ధి అనే అంశంపై వ్యాసరచన పోటీలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ వ్యాసరచన పోటీలలో దాదాపు 30 స్కూళ్ళకు చెందిన 300 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. వ్యాసరచన పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ దస్తగిరి పర్ల ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ప్రెసిడెంట్, జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సర్టిఫికెట్, బహుమతి ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి అనురాధ, రెడ్ క్రాస్ వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు ఉస్మాన్ భాష, మద్దిలేటి, డిఏఫ్ఓరాజు నాయక్ పాల్గొన్నారు.దాదాపు 30 స్కూల్స్ కు సంబంధించిన విద్యార్థులలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన ప్రతి స్కూల్ టాపర్ కు రెడ్ క్రాస్ తరపున ప్రశంసపత్రము, బహుమతి అందజేయడం జరిగింది.

కుష్టు వ్యాధిపై అవగాహన

విశాలాంధ్ర-జూపాడుబంగ్లా : మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించే కార్యక్రమం పై ఆశ కార్యకర్తలకు అవగాహన నిర్వహించారు. అనంతరం జూపాడు బంగ్లాలో ర్యాలీ నిర్వహించారు. డాక్టర్ గంగాధర్ మాట్లాడుతూ గ్రామాలలో ప్రతి ఇంటికి వెళ్లి వివరాలు సేకరించాలని వారన్నారు. కుష్టు వ్యాధి కలిగిన వారి లక్షణాలు చర్మంపై స్పెషల్ లేని రాగి రంగు గల మచ్చలు మరియు చర్మం పొడిగా ఉండుట కనుబొమ్మలు మరియు కనురెప్పల వెంట్రుకలు రాలిపోవడం అదేవిధంగా కనురెప్పలు మూత పడకపోవడం, మందమైన మెరిసే జిడ్డుగల చర్మం చెవులపై బోడి పేలు, చేతుల నుండి వస్తువులు జారిపోవడం అరచేతులు అరికాళ్ళలో స్పర్శ లేకుండా ఉండడం, తిమ్మిర్లు కలిగి ఉండడం , వేడి వస్తువులు తెలియక పోవడం వంటి లక్షణాలు ఉన్న వారి కి కుష్టు వ్యాధి లక్షణాలు ఉంటాయని వారన్నారు. ఆశా ఆశ కార్యకర్తలు వాలంటీర్లు ప్రతి కుటుంబం దగ్గరికి వెళ్లి వారి వివరాలు సేకరించాలని వారన్నారు. డాక్టర్ సభ మాట్లాడుతూ ఆశ కార్యకర్తలు కలిసి గ్రామములో ప్రతి గృహమును సందర్శించి ఇంటిలోని వారిని వివరాలను అడిగి కుష్టు వ్యాధి లక్షణాలు ఉన్న వారిని గుర్తించ వలనని వారు అన్నారు. ఈనెల 15వ తేదీ నుండి డిసెంబర్ 5వ తేదీ వరకు గ్రామాలలో ప్రతి గృహానికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, పరీక్షలు చేయవలెనని వారన్నారు.ఆరోగ్యకార్యకర్తలు రాముడు ,విజయలక్ష్మమ్మ, పాల్గొన్నారు.

విశాలాంధ్ర-చాగలమర్రి : గ్రామాల్లో కుష్టు వ్యాధిపై అవగాహన కల్పించి వ్యాధి నివారణకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని వైద్యులు నారాయణరెడ్డి తెలియజేశారు.పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కుష్టువ్యాధి సర్వేపైఏఎన్ఎమ్‌లు,ఆశా కార్యకర్తలకు,వాలంటీర్లకు అవగాహనను సోమవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 15 వ తేదీ నుంచి వచ్చే నెల 5 వ తేదీ వరకు ఇంటింటి సర్వే నిర్వహించడం జరుగు తుందని వివరించారు.మహిళా వైద్యురాలు అంజలి,హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటమ్మ, సూపర్వైజర్లురామలింగారెడ్డి,రామచంద్రుడు,సీతారాముడు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-అవుకు : మండలం ఉప్పలపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సోమవారం డాక్టర్ టి.వినోద్ కుమార్ వైద్యాధికారి ఆధ్వర్యంలో కుష్టువ్యాధి ఇంటింటి సర్వేపై కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్,ఆరోగ్యకార్యకర్తలకు, ఆశా కార్యకర్తలకు శిక్షణ సమావేశం నిర్వహించారు. మల్లేశ్వరి ,కే కమాల్ సాహెబ్ ,ఆర్ వేణుగోపాల రాజు, దానమ్మ ,తేరిసమ్మ, ఆరోగ్య కార్యకర్తలు మరియు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రంధాలయ అభివృధికి విరాళం

విశాలాంధ్ర-గడివేముల : 55వ గ్రంధాలయ వారోత్సవలను గ్రంధాలయ అధికారి వెంకటేశ్వర రెడ్డి సోమవారం నాడు స్థానిక గ్రంధలయం లో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా గడివేముల లోని రాజరాజేశ్వరి హై స్కూల్ కరస్పాండెంట్ రామేశ్వరావు పాల్గొని నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళిలు అర్పించారు.అనంతరం కరస్పాండెంట్ రామేశ్వరావు బాలల దినోత్సవాన్ని పూరష్కరించుకొని జవహర్ లాల్ నెహ్రూ గురించి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో నెహ్రూ చురుకుగా పాల్గొని యువకులను ప్రోత్సహించ్చేవారన్నారు. సంపూర్ణ స్వరాజ్యమే తమ లక్ష్యం అని, నేటిబాలలే రేపటి పౌరులని, అందుకే పిల్లలు అందరూ బాగా చదువుకొని దేశం గర్వించదగ్గవారు కావాలన్నారు.అలాగే గ్రంధలయ అభివృద్ధి కి తన వంతు సహాయంగా పదివేల రూపాయలు విరాళంగా గ్రంధాలయ అధికారికి అందజేసారు. గ్రంధలయ శాఖ తరువున కరస్పాండెంట్ రామేశ్వరావు కి సన్మానించారు.పిల్లలందరితో విజ్ఞాన సమపార్జన ప్రతిజ్ఞ చేయించి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిటీసి సంజీవరెడ్డి, గ్రంధలయ పాఠకులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు, గ్రంధలయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రగతి పథంలో సహకార సంఘాలు

విశాలాంధ్ర-శిరివెళ్ల : మండల పరిధిలోని యర్రగుంట్ల, శిరివెళ్ల, భోయలకుంట్ల,తదితర గ్రామాలలో గల ప్రాథమిక వ్యవసాయ పరపతి సహకార సంఘాల లో సోమవారం సహకార వారోత్సవాల సందర్భంగా సొసైటి ఛైర్మన్ లు సహకార జండా ఆవిష్కరించారు. ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్యే గంగుల భిజెంద్ర రెడ్డి సహకారం తో సహకార సంఘ సొసైటీలు ఆర్థిక ప్రగతి పథంలో ముందుకు వెళుతున్నాయని సొసైటీ చైర్మన్ లు ఎన్ రాజశేఖర్ రెడ్డి,ఎం చిన్న నాగిరెడ్డి, జింకల శివలింగం,లు పేర్కొన్నారు.రైతులకు విరివిగా రుణాలు,అందిస్తూ రైతన్న ఆర్థిక ప్రగతి కి విశేష కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. చిన్న, సన్నకారు మధ్యతరగతి రైతులకు ఆర్థిక రుణాలు విరివిగా అందిస్తూ రైతు సేవలో తరిస్తూ రైతుల ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. బ్యాంక్ మేనేజర్ శ్రీనివాస రెడ్డి, అమర్నాథ్ రెడ్డి,సి ఈ ఓలు కె దస్తగిరి, భేగ్,నాగులయ్య, డైరక్టర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

క్యాన్సర్ బాధితురాలకి ఆర్థిక సహాయం

విశాలాంధ్ర - బనగానపల్లె: పట్టణంలోని కొండ పేటకు చెందిన యూసుఫ్ కుమార్తె షాహిదా క్యాన్సర్ తో బాధపడుతుండగా,ఈ విషయం తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి బీసీ ఇందిరా రెడ్డి వారి ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పవన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా కార్తీక వన భోజనం

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ప్రముఖ వైష్ణవ క్షేత్రమైన అహోబిలం లక్ష్మీనరసింహస్వామి సన్నిధిలో కార్తిక మూడవ సోమవారం సందర్భంగా కార్తీక వన భోజన మహోత్సవ కార్యక్రమంవైభవంగా జరిగింది. అహోబిలం 46వ పీఠాధిపతి శ్రీ వన్ శఠగోప రంగనాథ యతీంద్ర మహాదేశికన్ స్వామి ఆధ్వర్యంలో కార్యక్రమం చూడముచ్చటగా జరిగింది.ఈ కార్యక్రమంలో అహోబిల మఠం జీపిఏ సంపత్ పాల్గొన్నారు.

వనభోజనంలో పాల్గొన్న మండల విప్ గంగుల

అహోబిలం లక్ష్మీ వనంలో నిర్వహించిన కార్తీక వనభోజనం మహోత్సవ కార్యక్రమానికి శాసనమండలి విప్ గంగుల ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు. అక్కడ పీఠాధిపతి చేస్తున్న అభిషేకాన్ని తిలకించారు.పీఠాధిపతిని దర్శించుకుని ఆయన ఆశీస్సులు పొందారు.. అనంతరం భక్తులతో కలిసి భోజనం చేశారు. కేడీసీసీ బ్యాంక్ డైరెక్టర్ నాసారి వెంకటేశ్వర్లు, సిఐ రాజశేఖర్ రెడ్డి, రూరల్ ఎస్ఐ నరసింహులు ఉన్నారు

ఏపీయూడబ్ల్యూజే కోసిగి మండల కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-కోసిగి : ఏపీయూడబ్ల్యూజే కోసిగి మండల కమిటీ ఎన్నికను సోమవారం శ్రీ శక్తి భవనం నందు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికను ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర,జిల్లా కమిటీ ఆదేశాల మేరకు జిల్లా ఉపాధ్యక్షులు చాంద్ బాషా , జిల్లా సహాయ కార్యదర్శి హనుమేష్ , సీనియర్ జర్నలిస్టులు జయరాజు,సురేష్ , శేఖర్ , శ్రీరాములు ఆధ్వర్యంలో చేపట్టారు. ఏపీయూడబ్ల్యూజే మండల అధ్యక్షుడిగా షబ్బీర్ , గౌరవ అధ్యక్షులుగా గద్దం. ఈరన్న , ఉపాధ్యక్షులుగా కర్రెప్ప,నరసింహులు , ప్రధాన కార్యదర్శి ప్రదీప్, సహాయ కార్యదర్శులుగా ప్రవీణ్,ప్రభాకర్ , కోశాధికారి నాగరాజు మరియు కార్యవర్గ సభ్యులు శ్రీరాములు,రాజేష్ వీరితోపాటు మరో 12 మందిని సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలంలో ఉన్న విలేకరులకు ఇళ్ల స్థలాలు,ఇళ్ల మంజూరు ఏపీయూడబ్ల్యూజే మండల కార్యాలయం, కోసిగి మండలానికి సంబంధించి సంక్షేమనేది వంటి సమస్యలను ఎజెండాగా పెట్టారు. రాబోయే రోజుల్లో విద్య,వైద్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులైన జర్నలిస్టులకు అందించేందుకు కృషి చేయాలన్నారు. ప్రతి ఒక్క జర్నలిస్టు కలిసికట్టుగా ముందుకెళ్లి యూనియన్ సలహాలు, సూచనలతో మండల కమిటీ అందరి మన్ననలు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విలేకరులు యూసుఫ్,సతీష్,రఘు,బాబు, మహమ్మద్ ,నాగరాజు , మధు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు పార్టీల పునరేకీకరణ జరగాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కమ్యూనిస్టు పార్టీల పునరేకీకరణ జరగాలని ఐక్యకన్వీనింగ్ మేధావుల కమిటి అభిప్రాయం వ్యక్తం చేసింది. సోమవారం కర్నూలు నగరంలోని కమ్యూనిస్టు పార్టీల ,వామపక్ష పార్టీల , ఎంఎల్ పార్టీలో సానుభూతి మేధావుల సమావేశం ఎస్టీయూ భవన్ నందు జరిగింది. ఈ సమావేశానికి ఎస్ మనోహర్ మాణిక్యం అధ్యక్షత వహించారు .ఈ సమావేశంలో డాక్టర్ బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ ఈ దేశంలో కమ్యూనిస్టుల మరియు వామపక్షాల ఉద్యమం ముందుకు తీసుకోవడానికి ఐక్య కార్యాచరణతో ముందుకు పోతూ కమ్యూనిస్టుల పునరేకీకరణ జరగాలన్నారు. సీపీఐ ,సీపీఎం నగర కార్యదర్శి కామ్రేడ్ పి రామకృష్ణారెడ్డి ,రాజశేఖర్ హాజరై వారు మాట్లాడుతూ విడిపోయిన కమ్యూనిస్టు పార్టీలు ఐక్యం కావాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. ఈ ఐక్యకార్యాచరణతో ముందుకు పోవాల్సిన అవసరం ఉందని వామపక్ష పార్టీలు మేధావులు తో కన్వీనింగ్ కమిటీ ఏర్పాటు చేసి బలమైన కమ్యూనిస్టు ఉద్యమం నిర్మించడానికి కోసం ప్రజలందరి సహాయ సహకారాలు అవసరమన్నారు. డాక్టర్ కరణం మాట్లాడుతూ చీలిపోయిన కమ్యూనిస్టులు ఉద్యమం ఐక్యమైతేనే ప్రజలు కమ్యూనిస్టుల పైన పెట్టుకున్న ఆశలు నెరవేర్చగలరని వారు పిలుపునిచ్చారు .పీఓపీ నాయకులు శ్రీనివాసరావు మాట్లాడుతూ మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా కమ్యూనిస్టులు అందరూ ఐక్యమై బూర్జివ పార్టీలకు వ్యతిరేకంగా ఐక్య పోరాటాలు నిర్వహించాలన్నారు, ఎస్‌యూసీఐ నాయకులు నాగన్న ,భాస్కర్ ,డాక్టర్ రాంగోపాల్ ,శేషగిరి ,నాగేంద్ర ,అడ్వకేటర్లు ఓంకార్, చంద్రుడు ,రవి గువేరా, తదితరులు పాల్గొని మాట్లాడారు.

నూతన ఐక్య కన్వీనింగ్ కమిటీ ఎన్నిక..... కమిటీ కన్వీనర్ గా ఎస్ మనోహర్ మాణిక్యం ,కో కన్వీనర్ గా సీపీఐ రామకృష్ణా రెడ్డి ,రాముడు , సీపీఎం రాజశేఖర్, బస్తిపాడు రామకృష్ణారెడ్డి, దీనితోపాటు 12 మంది ఐక్య కన్వీనింగ్ కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

నవ భారత నిర్మాత నెహ్రూ

విశాలాంధ్ర - కర్నూల్ క్రైమ్ : నవభారత నిర్మాత పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ గారని కర్నూలు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు యం సుధాకర్ బాబు అన్నారు. నెహ్రూ 133వ జయంతి సందర్భంగా సోమవారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ దేశానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన అనంతరం భారత తొలి ప్రధాన మంత్రిగా పండిట్ జవహర్ లాల్ నెహ్రూ ఎన్నిక అయ్యారన్నారు. ముందుగా పార్టీ కార్యాలయంలో పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటమునకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సుధాకర్ బాబు అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ కార్యక్రమంలో నియోజక వర్గాల కాంగ్రెస్ ఇన్చార్జీలు సి అశోక రత్నం, దామోదరం రాధాకృష్ణ, కాంగ్రెస్ డాక్టర్స్ సెల్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి సిటీ కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఖాజా హుస్సేన్ సిటీ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు యస్ ప్రమీల కాంగ్రెస్ నాయకులు ఎస్ ప్రభాకర్ రెడ్డి జీ వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

విశాలాంధ్ర - హొళగుంద: మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని సీఐ ఈశ్వరయ్య హెచ్చరించారు. సోమవారం హొళగుందా పోలీస్ స్టేషన్‌ను సీఐ ఈశ్వరయ్య సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. గ్రామాలో పోలీసులు గట్టి నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రజలతో పోలీస్ సిబ్బంది కలిసి పోవాలని ఎలాంటి పెండింగ్ కేసులు లేకుండా చూడాలని ఆదేశించారు .సీఐ వెంట ఎస్సై అబ్దుల్ జహీర్ ,ఏఎస్ఐ శ్రీనివాసులు పాల్గొన్నారు. రికార్డులను తనిఖీ చేసి సీఐ సంతృప్తి వ్యక్తం చేశారు

టిడ్కో ఇళ్లు అప్పగించండి !

విశాలాంధ్ర - కర్నూల్ సిటీ : టిడ్కో ఇంటికి అధికారులు నిర్ణయించిన రుసుము మొత్తం చెల్లించాము, పట్టా కూడా ఉంది అయినప్పటికీ ఇంతవరకు ఇంటిని అప్పగించలేదని, తమ ఆర్థిక ఇబ్బందులను అర్థం చేసుకొని వీలైనంత త్వరగా టిడ్కో గృహాన్ని అప్పగించాలని బంగారు పేటకు చెందిన నారాయణమ్మ కమీషనర్ ఏ భార్గవ తేజను అభ్యర్థించారు. సోమవారం నగరపాలక సమావేశ భవనంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో కమిషనర్ ఏ భార్గవ తేజ ప్రజల నుంచి వినతులను స్వీకరించారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ ఎస్ వి రమాదేవి, ఎస్ఈ శేషసాయి గ, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, మేనేజర్ చిన్న రాముడు, ఆర్వో జునీద్ పాల్గొన్నారు.

సంక్షేమం, అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యం

విశాలాంధ్ర-వెల్దుర్తి రూరల్ : ప్రజల సంక్షేమం అభివృద్ధి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు.మండల పరిధిలోని చెరుకులపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి నవరత్న పథకాల లబ్ధిపై కరపత్రాలను అందజేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా సంక్షేమ పథకాలను అర్హులకు అందిస్తున్నారన్నారు.అర్హులైన వారు నేరుగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు వైఎస్ఆర్సిపి అధికారంలోకి రాగానే కులమతాలకు అతీతంగా ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు.రాజకీయాలకు తావు లేకుండా అర్హత ప్రామాణికంగా పథకాలను అందించిన ఘనత సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ కంగాటి వంశీధర్ రెడ్డి, వైస్ ఎంపీపీ రాజేశ్వరి, సర్పంచ్ రాములమ్మ, ఎంపీడీవో శ్రీనివాసరావు, ఈఓఆర్డి నరసింహులు, విద్యుత్ శాఖ ఏఈ రాఘవేంద్ర ప్రసాద్, వీఆర్వో రమణారెడ్డి పాల్గొన్నారు.

చంద్రబాబు పర్యటనను విజయవంతం చేద్దాం

విశాలాంధ్ర-వెల్దుర్తి రూరల్ : స్థానిక టిడిపి కార్యాలయంలోటిడిపి మండల అధ్యక్షులు బలరాం గౌడ్, మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పత్తికొండలో పర్యటిస్తున్న సందర్భంగా టిడిపి ఇన్చార్జ్ కెఈ శ్యాంబాబు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు,కార్యకర్తలు,అన్న స్వర్గీయ ఎన్ టి రామారావు అభిమానులు,టిడిపి తెలుగు నాయకులు,తెలుగు తమ్ముళ్లు, అందరూ కలిసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని పిలుపునిచ్చారు. సూదేపల్లె జయరాముడు, రామచంద్రుడు, వీరభద్రుడు,ఐజయ్య,బజార్ పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి గ్రస్తులను గుర్తించండి

విశాలాంధ్ర-దేవనకొండ రూరల్ : మండల పరిధిలోని కుష్టు వ్యాధిగ్రస్తులను గుర్తించాలి అని ఆరోగ్య కేంద్రంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వైద్యులు డాక్టర్ విజయభాస్కర్ డాక్టర్ రేష్మ సూచించారు సోమవారం ఆరోగ్య కేంద్రంలో సిహెచ్ఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో వైద్య సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించారు. వారు మాట్లాడుతూ నేటినుండి 21 రోజులు వరకు ప్రతి గ్రామంలో ఆశా కార్యకర్త మరియు వాలంటీరు సమన్వయం చేసుకొని రోజు 20 ఇళ్ల చొప్పున సమగ్ర సర్వే నిర్వహించి కుష్టి వ్యాధిగ్రస్తులను గుర్తించి నివేదిక ఇవ్వాలని తెలిపారు వైద్య సహాయానికి ఆరోగ్య కేంద్రానికి వచ్చే రోగులు పట్ల వైద్య సిబ్బంది జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. హెల్త్ సూపర్వైజర్లు ఉమాబాయి హనుమంతమ్మ రామ్మోహన్ శ్రీధర్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: విద్యారంగ సమస్యల పరిష్కారానికై ఉద్యమించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న,సిపిఐ మండల కార్యదర్శి డి రాజా సాహెబ్ లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక చదువుల రామయ్య భవనంలో ఏర్పాటుచేసిన ఏఐఎస్ఎఫ్ మండల సమితి సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అవలంబిస్తున్న విద్యా రంగ సమస్యల పరిష్కారానికి విద్యార్థులు ఉద్యమాలకు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు. నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

ఏఐఎస్ఎఫ్ మండల నూతన కమిటీ ఎన్నిక: పత్తికొండ మండలం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండల అధ్యక్షులుగా హరి, ఉపాధ్యక్షులుగా రాజు, షాకీర్, మల్లికార్జున, వలి, కార్యదర్శిగా నజీర్, సహాయ కార్యదర్శులుగా రోషన్, మా భాష, సమీర్, షాషావలి, కోశాధికారిగా శివ తో పాటు 15 మంది కౌన్సిల్ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.

కరవు మండలంగా ప్రకటించాలి

విశాలాంధ్ర-పత్తికొండ: మండలాన్ని కరువు మండలం గా ప్రకటించాలని సిపిఐ మండల కార్యదర్శి డి.రాజా సాహెబ్ డిమాండ్ చేశారు. సోమవారం సిపిఐ నాయకులు తహసిల్దార్ విష్ణు ప్రసాద్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ప్రారంభంలో సరైన వర్షాలు కురవక, అక్టోబర్ నెలలో ఎడతెరపి లేకుండా 20 రోజులపాటు కురిసిన అధిక వర్షాలకు రైతులు వేసిన పంటలు పూర్తిగా దెబ్బతిని తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. అయితే రెవెన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు పత్తికొండ ప్రాంతంలో కరువు లేదని జిల్లా అధికారులకు నివేదికలు పంపడం వల్లే, పత్తికొండ మండలాన్ని కరువు మండలం గా ప్రకటించలేదని ఆయన పేర్కొన్నారు. కరువు పరిశీలన బృందం క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి పత్తి, వేరుశనగ, ఆముదం, టమోటా, తదితర పంటలకు ఎకరాకు 40,000 పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. పంట పెట్టుబడికి బ్యాంకుల్లో రైతులు తీసుకున్న రుణాలన్నింటినీ పూర్తిగా మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి రంగన్న, ఏఐటీయూసీ తాలూకా అధ్యక్షులు నెట్టికంటయ్య, గౌరవ అధ్యక్షులు మాదన్న, పందికోన సిపిఐ శాఖ కార్యదర్శి జోహారాపురం కాశి, నాయకులు నరసింహులు, ఉచ్చన్న, ప్రకాష్, రంగడు తదితరులు పాల్గొన్నారు.

చలో ఢిల్లీని విజయవంతం చేయండి

విశాలాంధ్ర-ఆస్పరి : విద్య, ఉపాధి హక్కుల సాధనే లక్ష్యంగా నవంబర్ 25న ఏఐఎస్ఎఫ్ ఏఐవైఎఫ్ తలపెట్టిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కారుమంచి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సిపిఐ కార్యాలయంలో ఏఐఎస్ఎఫ్, వైఎఫ్ ల ఆధ్వర్యంలో తలపెట్టిన చలో ఢిల్లీ వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన జాతీయ విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలని, భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ అమల్లోకి తీసుకురావాలని, దేశవ్యాప్తంగా ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయాలని నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని, డిమాండ్ చేస్తూ విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో నవంబర్ 25వ తేదీన చలో ఢిల్లీ పార్లమెంట్ మార్చ్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఆస్పరి మండలం నుండి విద్యార్థులు, యువత, నిరుద్యోగులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. సిపిఐ మండల సహాయ కార్యదర్శి కృష్ణమూర్తి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మన్న, రమేష్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు నాగేంద్ర, యువరాజు, మండల నాయకులు దస్తగిరి, రామాంజిని పాల్గొన్నారు.

గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర-మంత్రాలయం : వి.తిమ్మాపురం గ్రామంలో సర్పంచ్ వీరారెడ్డి, వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు రామలింగారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి హాజరైన వైఎస్సార్సీపీ జిల్లా అధ్యక్షులు వై. బాలనాగిరెడ్డి వైఎస్సార్ సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి లకు ఘన స్వాగతం పలికారు. ముందుగా శాలువ కప్పి, ఇరువురి కి గజమాలతో సన్మానం చేశారు. గ్రామంలోని గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అమలు తీరును గురించి లబ్దిదారులతో అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లడంతో వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాధవరం ఎస్ఐ కిరణ్ బాబు, వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ జి. భీమిరెడ్డి, ఇన్ చార్జ్, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి, మండల స్థాయి అధికారులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, రాంపురం రెడ్డి సోదరుల అభిమానులు పాల్గొన్నారు.

కర్నూలుటీగల్ : పాణ్యం నియోజకవర్గ పరిధిలోని,కల్లూరు అర్బన్ 34 వ వార్డులోని 92 వ సచివాలయం గురుబ్రహ్మ నగర్ సోమవారం వార్డులో పర్యటించి వార్డు అభివృద్ధి కోసం కృషి చేస్తానని పాణ్యం శాసనసభ్యులు కాటసాని రాంభూపాల్ రెడ్డి ,నగర మేయర్ ,బీవై. రామయ్య కాలనీలోని ప్రతీ గడపకు వెళ్లి ప్రభుత్వాన్ని దీవించాలని కోరారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి అందేలా చూడాలని సంబంధిత సచివాలయ సిబ్బందిని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సిద్దారెడ్డి రేణుక,స్థానిక వార్డ్ కార్పొరేటర్ ఎరుకల వెంకటేశ్వర్లు,స్టాండింగ్ కమిటీ మెంబర్ సాన శ్రీనివాసులు,కార్పొరేటర్లు...గాజుల శ్వేతారెడ్డి, సాపురు మాధురి,మిద్దె చిట్టెమ్మ,దండు లక్ష్మీకాంత్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,నారాయణరెడ్డి,కో-ఆప్షన్ మెంబర్ కృష్ణమూర్తి,పెద్దపాడు శ్రీదర్ రెడ్డి,వైజా.బాల చంద్రారెడ్డి,కల్లూరు మండల సింగిల్ విండో ప్రెసిడెంట్ శివ శంకర్ రెడ్డి,వీరశైవ లింగాయత్ కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోలు గోపాల్ రెడ్డి, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

17 చంద్రబాబు పర్యటన

విశాలాంధ్ర - నందవరం : ఎమ్మిగనూరులో జరుగు జాతీయ టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పర్యటనను విజయవంతం చేయాలని మండల కన్వీనర్ చిన్నరాముడు సోమవారం మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.ఈనెల 17వ తేదీన ఎమ్మిగనూరు మండలంలోని కోటేకల్ దగ్గర స్వాగతం పలికి బైక్ ర్యాలీగా వచ్చి ఎమ్మిగనూరు పట్టణానికి చేరుకుంటారన్నారు. ఎమ్మిగనూరు పట్టణంలో రోడ్ షో నిర్వహిస్తూ సాయంత్రానికి తేరుబజార్ కు చేరుకుంటారని తెలిపారు. తేరుబజర్ లో జరుగు బహిరంగ సభకు భారీ ఎత్తున హాజరై నారా చంద్రబాబు నాయుడు ఎమ్మిగనూరు పర్యటనను , కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీసెల్ ఉపాధ్యక్షులు ఈరన్న గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు దేశాయ్ మాధవరావు, మండల ఉపాధ్యక్షులు ఖాసీం వలి, మాజీ వైస్ ఎంపీపీ రఘుమూర్తి స్వామి, మండల బిసి సెల్ అధ్యక్షులు గోపాల్, మాజీ మార్కెట్ యార్డు డైరెక్టర్ రామకృష్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న ఇళ్లు...పేదలందరికి కన్నీళ్లు



విశాలాంధ్ర-వెల్దుర్తి : జగనన్న కాలనీలతో సాకారం కాని పేదల సొంతింటి కళ...పేదలకు న్యాయం జరిగేందుకే జనసేన పార్టీ ఆధ్వర్యంలో సామాజిక పరిశీలన కార్యక్రమాన్ని చేపట్టాం జనసేన పార్టీ పత్తికొండ నియోజకవర్గ నాయకుడు సిజి రాజశేఖర్ జనసేన పార్టీ ఆధ్వర్యంలో 12,13,14 తేదీలలో నిర్వహించు జగనన్న ఇల్లు-పేదలందరికీ కన్నీళ్లు అనే సామాజిక పరిశీలన కార్యక్రమంలో భాగంగా మూడవరోజు రోజు 13 తేదీన న వెల్దుర్తి మండలంలో పర్యటించడం జరిగింది. తదనంతరం జనసేన పార్టీ నాయకుడు సిజి రాజశేఖర్ మాట్లాడుతూ, వెల్దుర్తి గ్రామానికి సంబంధించిన వారికి,వెల్దుర్తి నుంచి బ్రహ్మగుండం దగ్గరగా అంటే సుమారు మూడు నాలుగు కిలోమీటర్ల దూరంలో 350 దాక పట్టాలిచ్చారు, కానీ ఇక్కడ ఇల్లు నిర్మించుకోవడానికి, ఎలాంటి ప్రయోజనం లేని చోట స్థలాలు ఇవ్వడం వల్ల, ఇంతవరకు అక్కడ పునాది కూడా వేయలేకపోతున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జనసేన పార్టీ నాయకులు, నాయకల్ బాబ్జి,శివరాజు, కటార్ కొండ భాస్కర్,నాగేశ్వరరావు, చిరంజీవి, మధుసూదన్,మాలిక్ భాష, జీవన్ కుమార్, రాముడు, ఆంజనేయులు పాల్గొన్నారు.

టమోటో పంటకు మద్దతు ధర కల్పించాలి

విశాలాంధ్ర-దేవనకొండ టమోటకు మద్దతు ధర కల్పించి రైతులను ఆదుకోవాలని తహశీల్దార్ కార్యాలయం ఎదుట ఎపి రైతుసంఘం అద్వర్యంలో దర్నా నిర్వహించారు.మండల అధ్యక్షుడు ఇబ్రహీం అధ్యక్షత న ధర్నా నిర్వహించగా ,కౌలు రైతుసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె.తిమ్మయ్య, జిల్లా సహాయ కార్యదర్శి ఎం.జగదీష్ లు మాట్లాడుతూ రైతు పండించిన పంటలకు మద్దతు ధర కల్పించాలని రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.పత్తి బయట రూ.9 వేలకు పైగా ధర పలికితే ప్రభుత్వ మాత్రం రూ.6200 మద్దతు ధర ప్రకటించి రైతుల పొట్టకొడుతుందన్నారు. అధిక ధరలు కు రైతు విత్తనాలు ,ఎరువుల కొనుగోలు చేసి కూలీలు కు అధిక ఖర్చు పెట్టి పంట పండిస్తే నేడు మార్కెట్ నందు పలుకుతున్న ధరలు రైతు కంట నీరుపెట్టించేలా ఉన్నాయన్నారు.కార్యక్రమంలో ఎఐకెఎస్ నాయకులు బి.గోవింద్, నాగరాజు, రహిమాన్, కోదండ, వి.బజారి, తిమ్మో తి,మద్దిలేటి,ప్రసాద్,పెద్దయ్య, శ్రీను,శ్రీరాములు,ఆంజనేయులు , పాల్గొన్నారు.

వికలాంగులు సమస్యలు పరిష్కరించండి

విశాలాంధ్ర-ఆదోని రూరల్ : 41 అడుగు ఆంజనేయస్వామి దేవాలయం దగ్గర అమ్మ దివ్యాంగుల వృద్ధుల ఆశ్రమాన్ని భూ కబ్జాదారులు కూల్చివేయడం జరిగిందని వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షుడు ఈరన్న,డివిజన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు సోమవారం డిఎస్పి వినోద్ కుమార్ కు వినతి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రుద్ర బావోజి మఠం మన్యం భూమి 50 సెంట్లు స్థలాన్ని మఠం పెద్దలు దివ్యాంగుల అభివృద్ధి స్కిల్ డెవలప్మెంట్, ఫిజియోథెరపీ,స్టడీ సెంటర్, కుటీర పరిశ్రమ ఏర్పాటు చేసుకోవాలని మరీ చెప్పి ఇచ్చినట్లు వివరించారు. గత ఆదివారం అర్ధరాత్రి ఒంటిగంట సమయంలో ఆశ్రమాన్ని మూడు జెసిబి లతో రియల్ ఎస్టేట్ వ్యాపారి ముత్యాల రామకృష్ణ అనుచరులు రౌడీ గుండాలతో నేలమట్టం చేశారని గోడు వినిపించారు. ఫర్నిచర్ ఫ్యాన్లు బట్టలు వంట సామాగ్రిని దొంగలించారని భయాందోళనకు గురి చేస్తున్నటువంటి వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని కోరారు. దాదాపు రూ,,20 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని,ప్రభుత్వం ఆశ్రమాన్ని నిర్మించి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జరిగిన ఘటనపై డిఎస్పి సానుకూలంగా స్పందించినట్లు చెప్పుకొచ్చారు.ఈ కార్యక్రమంలో దివ్యాంగులు దస్తగిరి,హనుమంతు,మాల తిమ్మప్ప పాల్గొన్నారు.



సొంతింటి కల నెరవేర్చిన ఘనత సీఎం దే

విశాలాంధ్ర-ఆస్పరి :పేదవాడి సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కిందని వైకాపా మండల కన్వీనర్ పెద్దయ్య, మాజీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా కేడీసీసీ డైరెక్టర్ రాఘవేంద్ర, సింగిల్ విండో చైర్మన్ గోవర్ధన్ లు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్దె ఇళ్లలో ఉంటున్న వారి సొంతింటి కల నెరవేర్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌దేనని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరి సొంతింటి కల సాకారాం చేయడానికే జగన్న కాలనీలను ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రభుత్వం నిర్మిస్తుందన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఒక్కో పంచాయితీకి 20 ఇళ్ల మంజూరు అయితే నేడు ప్రభుత్వం కాలనీలనే నిర్మిస్తుందని తెలిపారు. వైయస్సార్సీపి కో కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, నాయకులు తిమ్మప్ప, ప్రకాష్, సొసైటీ డైరెక్టర్ కుక్కల రంగన్న, వేణుగోపాల్ పాల్గొన్నారు.

ఐక్యమత్యంతో పోరాటాలు కొనసాగించాలి

విశాలాంధ్ర-ఆస్పరి : జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యమత్యంతో పోరాటాలు కొనసాగించాలని ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సుంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు స్వరూప్, చంద్ర మోహన్, జిల్లా సహాయ కార్యదర్శి శ్రీధర్ లు పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏపీయూడబ్ల్యూజే మండల నూతన కమిటీని జిల్లా కార్యవర్గ సభ్యులు నాగన్న అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టులు హక్కుల కోసం సమిష్టిగా పోరాడి సాధించుకోవాలన్నారు. అనంతరం మండలం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు గౌరవ అధ్యక్షులుగా సాక్షి తిమ్మన్న, అధ్యక్షులుగా వార్త శ్రీనివాసులు, కార్యదర్శిగా ప్రజాశక్తి మురళి, ఉపాధ్యక్షులుగా ఆంధ్రప్రభ శ్రీనివాసులు, ఆంధ్రజ్యోతి శివకేసవ, కోశాధికారిగా మనం వెంకటేష్, ఆర్గనైజింగ్ కార్యదర్శి విశాలాంధ్ర నాగన్న, గౌరవ సలహాదారుడు ఈనాడు రూపమోహం, సహాయ కార్యదర్శులుగా లక్ష్మణ, రూబీమ్ తోపాటు మరికొందరిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల నూతన కమిటీ ఎన్నికలో ముఖ్య అతిథులుగా జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర, వైసీపీ మాజీ మండల కన్వీనర్ రామాంజనేయులు పాల్గొని నూతనంగా ఎన్నుకున్న మండల కమిటీ అధ్యక్ష,కార్యదర్శులకు పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు.

సంక్షేమ నిధికి 20వేలు సహాయం మండల జర్నలిస్టుల సంక్షేమ అభివృద్ధికి మాజీ వైసీపీ మండల కన్వీనర్ రామాంజనేయులు 5,000 వేలు, జిల్లా కెడిసిసి డైరెక్టర్ రాఘవేంద్ర 5,000 వేలు, సొసైటీ చైర్మన్ గోవర్ధన 5,000 వేలు, వైసీపీ మండల కన్వీనర్ 5,000 వేలు ఆర్థిక సాయం అందించారు. అనంతరం జర్నలిస్టులు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు.

అయ్యప్ప మాల ధారణ స్వాములకు బిక్ష ఏర్పాటు

విశాలాంధ్ర - వెల్దుర్తి : అయ్యప్ప మాల ధారణ స్వాములకు సోమవారం సీఐ యుగంధర్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు .కార్తీక మాసం సోమవారం కావడంతో కుటుంబ సమేతంగా పట్టణానికి రెండు కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్రహ్మగుండంలోని దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టారు . స్వాములకు గంధం ,కుంకుమలతో పాటు పండ్లు అందించారు .ఎలాంటి ఆటంకాలు జరగకుండా అందరూ సంతోషంగా శబరిమల కు వెళ్లి అయ్యప్ప స్వామిని దర్శించుకొని రావాలని ఆ దేవుని కోరినట్లు ఆయన తెలిపారు. సిఐ కుటుంబానికి గురు స్వాములు తీర్థప్రసాదాలు అందించారు